

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024





## ఉమ్మడి లక్ష్యం... వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్

* ఎక్కడా సమన్వయలోపం లేకుండా ప్రణాళిక
* బైబై వైసీపీ అనే ప్రజల ఆలోచనను ముందుకు తీసుకెళ్తాం
* 28వ తేదీన రెండు పార్టీల ఉమ్మడి భారీ బహిరంగ సభ తాడేపల్లిగూడెంలో
* త్వరలోనే ఉమ్మడి మేనిఫోస్టో విడుదల
* జనసేన – తెలుగుదేశం పార్టీల సమన్వయ కమిటీ సమావేశం అనంతరం మీడియాతో జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వకూడదు.. వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కావాలనే ఒకే లక్ష్యంతో జనసేన – తెలుగుదేశం పార్టీలు పూర్తి సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయి. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పని చేస్తాయి. సీట్లు, ఓట్లు విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకొని, ఇరు పార్టీలకు ఎక్కడా నష్టం వాటిల్లకుండా ఎన్నికలకు వెళ్తామని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు. జనసేన – తెలుగుదేశం పార్టీల సమన్వయ కమిటీ సమావేశం గురువారం విజయవాడలో జరిగింది. సమావేశం అనంతరం మీడియాతో శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ ‘‘రాష్ట్ర ప్రయోజనమే మిన్నగా, ప్రజలకు భవిష్యత్తు అందించే దిశగా రెండు పార్టీలూ ముందుకు వెళ్తున్నాయి. ఉమ్మడిగా బలంగా కలిసి పనిచేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పొత్తు ధర్మంలో భాగంగా కొందరు నాయకులు రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండాలి. కచ్చితంగా ప్రతి ఒక్కరికి తగిన న్యాయం జరుగుతుంది. రెండు పార్టీలు ఇప్పటికే పలుమార్లు సమన్వయ సమావేశాలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించాయి. అలాగే రెండు పార్టీలకు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎక్కడా ఇబ్బంది లేకుండా ఇదే స్ఫూర్తితో ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక ఉంటుంది.




*** న భూతో అనేలా ఉమ్మడి సభ**

28వ తేదీన తాడేపల్లిగూడెం సమీపంలోని ప్రత్తిపాడు వద్ద జరగబోయే ఇరు పార్టీల ఉమ్మడి బహిరంగ సభ న భూతో అనేలా ఉండబోతోంది. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఏ చేయబోతున్నాం... ఈ రాక్షస పాలనకు చరమ గీతం పాడేలా సభను నిర్వహిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇరు పార్టీల నాయకులను సభకు ఆహ్వానిస్తాం. 500 మంది ఆహ్వానితులను వేదికపై ఉండేలా భారీగా ఏర్పాట్లు చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలంతా ‘బైబై వైసీపీ’ అనే పరిస్థితి ఉంది. ఇదే ఉత్సాహాన్ని ప్రజల్లో నింపేలా, రెండు పార్టీల కార్యకర్తలకు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చేలా సభ ఉండబోతోంది. ఈ ప్రభుత్వం చేస్తున్న హడావుడి, సామాన్యుడిపై తీసుకొస్తున్న మానసిక ఒత్తిడిని వదిలించుకోవడానికి 50 రోజుల సమయం ఉంది. ఉమ్మడి మేనిఫెస్టోలో యువతకు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు భద్రత, రైతులకు భరోసా అనే అంశాలకు ప్రాధాన్యం ఇస్తాం. ఉమ్మడి మేనిఫెస్టో కూడా త్వరలోనే ప్రజల ముందుకు తీసుకువస్తాం’’ అన్నారు.

**★ ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలి : శ్రీ కె.అచ్చెన్నాయుడు, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు**

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ ‘‘ఈ నెల 28వ తేదీన నిర్వహించబోయే సభ నిర్వహణకు ఒక్కో పార్టీ నుంచి ఆరుగురిని పర్యవేక్షణ కమిటీగా నియమిస్తాం. సూపర్ సిక్స్, షణ్ముఖ వ్యూహం ఇప్పటికే ప్రజల్లోకి వెళ్లాయి. టిక్కెట్ల విషయాన్ని శ్రీ చంద్రబాబు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్ణయిస్తారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉమ్మడిగా ప్రయాణం చేయాలి. ఇద్దరు సఖ్యతగా ఉంటే చూడలేని దుర్మార్గుడు జగన్. తెలుగుదేశం – జనసేన పార్టీ ల మధ్య ఏదో ఒక తగవు సృష్టించి లాభపడాలి అనుకునే వ్యక్తి కావడంతో.. రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలి. ఈ దుర్మార్గ పాలనలో ప్రజలంతా బాధితులే. ఓడిపోతున్నామనే అక్కసుతో ఇప్పుడు మీడియాపైనా దాడులు చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. అన్ని సర్వేల్లోనూ, నివేదికల్లోనూ వైసీపీ ఓడిపోతుందని అర్థం అయ్యే రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడు. దీన్ని ప్రజలంతా గమనించాలి. ఓడిపోతున్నామనే అక్కసుతో భౌతిక దాడులకు దిగుతున్నారు. నేను నా రాజకీయ జీవితంలో ఎందరో నాయకులను చూశాను కానీ, ప్రజలంతా అసహ్యించుకునే రాజకీయ నాయకుడు మాత్రం జగన్ ఒక్కడే. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. ఈ దుర్మార్గ పాలకుడిని ఎప్పుడు ఇంటికి పంపిద్దామా అనేలా ప్రజలు వేచి చూస్తున్నారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించడానికి ప్రజలంతా ఇప్పటికే మానసికంగా సిద్ధంగా ఉన్నారు’’ అన్నారు. సమన్వయ కమిటీ సమావేశంలో జనసేన పార్టీ నుంచి శ్రీ బి.మహేందర్ రెడ్డి, శ్రీ కందుల దుర్గేష్, శ్రీ బొమ్మిడి నాయకర్, శ్రీ కొటికలపూడి గోవిందరావు, శ్రీమతి పాలవలస యశస్వి, తెలుగుదేశం పార్టీ నుంచి శ్రీ యనమల రామకృష్ణుడు, శ్రీ నిమ్మల రామానాయుడు, శ్రీ పితాని సత్యనారాయణ, శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.

## జనసేన – తెలుగుదేశం రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో చేసిన తీర్మానాలు



**1. ఇరు పార్టీల అధ్యక్షులకు కృతజ్ఞతలు**

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలను... సమగ్ర అభివృద్ధిని... ప్రజల క్షేమాన్నీ దృష్టిలో ఉంచుకొని తెలుగు దేశం – జనసేన పార్టీలు కలసి ప్రజా క్షేత్రంలో పని చేయాలని నిర్ణయం తీసుకున్న ఇరు పార్టీల అధ్యక్షులు శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, శ్రీ పవన్ కల్యాణ్ గారికి ఈ సమావేశం ధన్యవాదాలు తెలియచేస్తోంది. ఈ పొత్తును మనస్ఫూర్తిగా స్వాగతించి క్షేత్ర స్థాయిలో కలసి పని చేస్తున్న ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలకు అభినందనలు.

రాష్ట్రంలో పాలన గాడి తప్పింది. శాంతిభద్రతలు క్షీణించాయి. ఆడపడుచులకు రక్షణ కరవైంది. యువతకు భవిష్యత్తుపై ఆశలు కనిపించడం లేదు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతులను ఆదుకోవడానికి వైసీపీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా రైతులు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇటువంటి క్లిష్ట తరుణంలో ఆంధ్రప్రదేశ్ ను కాపాడుకోవడం బాధ్యతగా భావించి తెలుగుదేశం – జనసేన ఒక తాటిపై నిలిచి ఎన్నికలకు సంసిద్ధం అవుతున్నాయి. ఈ కూటమిని విజయం దిశగా ముందుకు తీసుకువెళ్ళేందుకు ఇరు పార్టీల అధ్యక్షులు చేస్తున్న అవిరళ కృషికి కృతజ్ఞతలు తెలియ చేస్తూ ఈ సమావేశం తీర్మానించింది.

**2. మీడియాపై గూండాగిరి ప్రజాస్వామ్యానికి హానికరం**



ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియా రంగంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాడులు పెరిగిపోతుండటం దురదృష్టకర పరిణామం. ఎన్నికలలో ఓటమి తప్పదనే భయంతో మీడియా ప్రతినిధులు, మీడియా కార్యాలయాలపై ఒక పథకం ప్రకారం వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారు. ఈ దాడులు పాలక పక్షమే చేస్తుండటం వైసీపీ నైజాన్ని వెల్లడిస్తోంది. వైసీపీ ప్రభుత్వ పాలనతో రాష్ట్ర పరిస్థితి ఏ విధంగా దిగజారిపోయిందో.. నేతల అరాచకాలు.. పాలకుడి వైఖరి ఏ స్థాయిలో ఉన్నాయో పత్రికలు, ఛానెళ్లు ప్రజలకు తెలియచెబుతున్నాయి. వీటిని జీర్ణించుకోలేని వైసీపీ ప్రభుత్వం– మీడియా సంస్థలు, పాత్రికేయులను కట్టడి చేసేందుకు జీవోలు ఇచ్చి కేసులు నమోదు చేయిస్తూ పత్రికా స్వేచ్ఛను హరిస్తోంది. ఎంపిక చేసిన మీడియా సంస్థలు, పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లపై దాడులకు తెగబడుతున్నారు. వైసీపీ పాలన మొదలైన కొద్ది నెలలకే తుని నియోజకవర్గంలో శ్రీ సత్యనారాయణ అనే విలేకరిని హత్య చేశారు. మీడియాపై అప్పటి నుంచి దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణ, ఈనాడు, ఆంధ్రజ్యోతి విలేకర్లు శ్రీ పరమేశ్వరరావు, శ్రీ వీరశేఖర్ లపై చేసిన మూక దాడులు... కర్నూలులో ఈనాడు కార్యాలయంపై చేసిన రాళ్ళ దాడి, ధ్వంసం ఘటనలను ఈ సమావేశం తీవ్రంగా ఖండిస్తోంది. మీడియాపై దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా భావిస్తూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖల దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సమావేశం తీర్మానిస్తుంది.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024









## మైనర్ బాలికను పరామర్శించిన: గాదె

శతఘ్ని న్యూస్: నరసరావుపేట నియోజకవర్గం పాలపాడు గ్రామం వాలంటీర్ శ్రీకాంత్ రెడ్డి వేధింపులకు తాళలేక సూసైడ్ ప్రయత్నించి నరసరావుపేట పట్టణంలోని జిపిఆర్ఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 14 ఏళ్ల బాలికను పరామర్శించిన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నరసరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త సయ్యద్ జిలానిలు అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె ప్రెస్ నీ ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ సహాయ కార్యదర్శి బెల్లంకొండ అనిల్, చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, అద్దేపల్లి ఆనంద్,బెల్లంకొండ ఈశ్వర్, బంధనం జ్యోతి, నరసరావుపేట పట్టణ అధ్యక్షులు జీవీఎస్ ప్రసాద్, కృష్ణశెట్టి గోవిందు, అచ్చుల సాంబశివరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆర్కే యాదవ్, గుప్తా శ్రీకాంత్, పట్టణ అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్, వీర మహిళలు, నాయకురాలు మిరియాల సుబ్బమ్మ, జడశ్రావణి, జక్కం నిర్మల, కొవ్వూరి శివ లీల, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురంలో ప్రజల్లోకి జనసేన



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రజల్లోకి జనసేన కార్యక్రమాన్ని జీడిగుప్ప మరియు కల్తునూరు గ్రామాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి జనసేన నాయకులతో మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ కలిసి కల్తునూరు, జీడిగుప్ప, రాయిగుడెం,ఇసునూరు గ్రామాలలో తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా ముందుగా చెల్లించిన ఆర్&ఆర్ ప్యాకేజీ విషయంలో చాలా మందికి అన్యాయం జరిగిందని,రావాల్సిన డబ్బులు ఇచ్చేసి ఇళ్లపట్టలు ఇచ్చేస్తే వెళ్ళిపోతామని వాపోయారు. ఎన్ని దరఖాస్తులు చేసినా, ఎమ్మెల్యే దృష్టికి ఎన్నిసార్లు వెళ్ళినా న్యాయం జరగలేదని వాపోయారు. మా గ్రామాలలో అభివృద్ధి శూన్యమని, ఆర్&ఆర్ కాలనీ పరిస్థితి కూడా అంతంత మాత్రం గానే ఉందని మౌలిక సదుపాయాలు ఏమి లేవని ముందు చూస్తే గొయ్యి వెనుక చూస్తే నుయ్యిలా మా పరిస్థితి ఉందని జనసేన నాయకులకు వివరించారు. కల్తునూరుకు రేషన్ సమస్య పీడిస్తుంది. ప్రభుత్వం ఇచ్చే రూపాయి బియ్యం తెచ్చుకోవడానికి జీడిగుప్ప నుంచి నాటు పడవల మీద తెచ్చుకోవాల్సి వస్తుందని 200 నుంచి 300 రూపాయలు ఖర్చు అవుతుందని మోయలేని భారంగా ఉందని వాపోయారు. నాయకులు సాయికృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని గోదావరి వరదలకు నరకం అనుభవిస్తున్నారని పోలవరం ప్రాజెక్ట్ మండల ప్రజలకు శాపంగా మారిందని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, రేషన్ బియ్యం ఇతర నిత్యావసర సామగ్రి ట్రాక్టర్ పై పంపించే విధంగా ప్రతిపాదన పెడతామని హామీ ఇవ్వడం జరిగింది. పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలంటే జనసేన కూటమి అధికారంలోకి రావాలని, వచ్చే మన ప్రభుత్వమే నిర్వాసితులకు న్యాయం చేస్తుందని నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి కెచ్చల పోషి రెడ్డి, నాయకులు కోట్ల రాజిరెడ్డి, మండల యూత్ నాయకులు పెడపెట్ల పవన్ కళ్యాణ్, అందెల కృష్ణారెడ్డి, కదల గణేష్ రెడ్డి, అందెల కన్నపరెడ్డి, కనుగుల వెంకటరెడ్డి, వల్ల రవీంధర్ రెడ్డి, కనుగుల సత్యనారాయణ రెడ్డి, కనుగుల సుధాకర్ రెడ్డి, వాళ్ళ బూసు రెడ్డి, వల్ల సాగర్ రెడ్డి, కధల శ్రీనివాస్ రెడ్డి కోండ్ల వినోద్ కుమార్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య: అతికారి దినేష్




శతఘ్ని న్యూస్: రాజంపేట, రాప్తాడులో జర్నలిస్టుపై దాడి అత్యంత హేయమైన చర్య అని, దీనిని జనసేన పార్టీ ముక్తకంఠంతో ఖండిస్తోందని రాజంపేట జనసేన సమన్వయకర్త అతికారి దినేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణ శివారులోని యల్లమ్మ ఆలయం సమీపంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి టిడిపి, జనసేన కూటమికి ప్రజలలో ఉన్న ఆదరణ, ఆ ఆదరణను నిష్పక్షపాతంగా ప్రచురించే పత్రికల పట్ల కక్ష పెంచుకుని ఓటమి భయంతో పత్రికా రంగంపై దాడికి సిద్ధపడ్డారని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మూల స్తంభమైన జర్నలిజంను జగన్ రెడ్డి అణచివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిత్యం ప్రజా సమస్యలపై అక్షర యుద్ధం చేసే జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ల్యాండ్, సాండ్, వైన్, మైన్ దోపిడీలకు పాల్పడుతూ హత్యలు, అత్యాచారాలు, రౌడీయిజానికి తెర లేపడం ఆయన సైకో తత్వానికి నిదర్శనమన్నారు. నియంతలు, నిరంకుశత్వ పాలకులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదని, ఇలాంటివారు కాలగర్భంలో కలిసిపోక తప్పదని హెచ్చరించారు. గతంలో పత్రికా రంగంపై ఉక్కు పాదం మోపేందుకు వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో నెంబర్ 938 ని విడుదల చేస్తే తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ జగన్మోహన్ రెడ్డి 2019 అక్టోబర్ 20న జీవో నెంబర్ 2430 విడుదల చేశారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా శ్రేయస్సు కోసం పోరాడే జర్నలిజంపై ఎన్ని దాడులకు పాల్పడినా, పాత్రికేయులను ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ప్రశ్నించే గొంతుకను ఆపలేరని హితవు పలికారు.

## రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పగల సత్తా జనసేనకే ఉంది: పెంటేల బాలాజీ

శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, అవినీతితో కుళ్లిపోయిన వైసీపీ సర్కార్ ను గద్దె దించి రాష్ట్రాన్ని బాగు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మరో కొన్ని రోజులు కలిసికట్టుగా పనిచేస్తే వైసీపీ దుష్టపాలన నుంచి విముక్తి పొందవచ్చని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ చెప్పారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది బైరా వెంకటకృష్ణను గురువారం జనసేన పార్టీ నాయకులతో కలసి పెంటేల బాలాజీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో సత్కరించి, జనసేన పార్టీలో చేరాలని సాదరంగా ఆహ్వానించారు. ఇందుకు బైరా కృష్ణ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులతో మాట్లాడుతూ రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్న ఏకైక పార్టీ జనసేన పార్టీని, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పగల సత్తా జనసేన పార్టీకే ఉందన్నారు. 25 ఏళ్ల రాజకీయాలను ఊహించుకుంటే కనిపించే ఒకే ఒక్క నాయకుడు పవన్ కళ్యాణ్ ని తెలిపారు. రాష్ట్రం బాగుపడాలి అంటే పవన్ కళ్యాణ్ లాంటి నిజాయతీపరుడైన నాయకుడికి మనం అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలు మార్చాలన్న ఆకాంక్ష తప్ప. కష్టపడి సంపాదించిన సొమ్మును సైతం ప్రజల కోసం ఖర్చు చేస్తున్న ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ ని వివరించారు. భవన నిర్మాణ కార్మికులు, మత్స్యకారులు, రాజధాని రైతుల సమస్యలపై పోరాడారని, రాజకీయ నాయకుడు అనే వాడు ఎలక్షన్ కోసం పోరాడతారని, కాని పవన్ కళ్యాణ్ వంటి గొప్ప నాయకుడు ముందు తరాల భవిష్యత్తు కోసం పోరాటం చేస్తారని పేర్కొన్నారు. జనసేనలో మేధావులు, బడుగు బలహీనవర్గాల ప్రజలు, మహిళలు చేరాలని, దుష్ట వైసీపీని ఇంటికి పంపించే వరకు మనందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల ఉపాధ్యక్షులు తిమ్మిశెట్టి కోటేశ్వరరావు, నాదెండ్ల మండల అధ్యక్షులు కొసన పిచియ్య, యడ్లపాడు మండల ఉపాధ్యక్షులు మల్లా కోటి, పట్టణ నాయకులు గోవిందు గణేష్, పగడాల ఎస్ ఆర్ శ్రీను, ముద్దా యోబు, వెంకటేష్, సాయి, వీర మహిళా నాయకులు అమరేశ్వరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పు వెంకటరత్తయ్య



శతఘ్ని న్యూస్: గుంటూరు, తెలుగుదేశం పార్టీ నాయకులు యన్.ఆర్.ఐ. డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని బుర్రిపాలెంలోని వారి స్వగృహంలో జనసేన పార్టి ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయటం జరిగినది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024







## శెట్టిం ఉప్పలయ్యని పరామర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, తాటిపాక ఎం.ఎస్ హాస్పిటల్ లో దుండగుల దాడిలో గాయపడి కోలుకుంటున్న శెట్టిం ఉప్పలయ్యని కలిసిన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మీకు జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చి డాక్టర్ ని కలిసి మెరుగైన వైద్యం అందించమని జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి గెడ్డం మహాలక్ష్మి ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి గుండాబత్తుల తాతాజీ, రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్, మలికిపురం మండల అధ్యక్షులు మల్లిపూడి సత్తిబాబు, రాజోలు మండల ఉపాధ్యక్షులు ఉల్లంపర్తి దర్శి, లంకలపల్లి సత్యనారాయణ, కోళ్ళ బాబీ, పోలిశెట్టి గణేష్, సుధా మోహన్ రంగ, గంగాధర్, వడ్డి సత్యం చెప్పడంజరిగింది.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రామ శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా, కేంద్రం రాయచోటి పట్టణ పరిధిలో గాలివీడుకు వెళ్ళే రోడ్డు పక్కన లక్ష్మీపురం నగర్ లో మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు వారి సొంత నిధులతో నూతన ఆలయాన్ని నిర్మించి ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా రాజంపేట అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి మిత్రులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి పట్టణం మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరికీ పెద్దాయన పాలకొండరాయుడు కృషి వల్ల చాలా ఆలయాలు నిర్మించి అందుబాటులోకి తీసుకురవడం పట్ల పాలకొండ్రాయుడుకి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నిర్మాణం పూర్తి అయిన శుభసందర్భంగా భక్తులు మరియు ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ప్రతిచేతికీ ఉపాధికోసం యుద్ధానికి మేము సిద్ధం

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో పినపోతు సత్తిబాబు & బలసాడి శ్రీనుల ఆధ్వర్యంలో స్థానిక 37 డివిజన్ ప్రగోడా స్కూలు ప్రాంతంలో ప్రతిచేతికీ ఉపాధికోసం యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈ నాలుగు ఏళ్ళలో కాకినాడలో ఉపాధి కల్పించలేకపోయిన ఎం.ఎల్.ఏ & ప్రభుత్వం ఎవరంటే జగన్మోహన్ రెడ్డి పాలనలో ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అని వీరిని నేను ఒకటే అడుగుతున్నాను అదేంటంటే కాకినాడలో యువతకి ఉపాధి కల్పించలేని మీరు దేనికోసం సిద్ధంగా ఉన్నారు వీళ్ళ జీవితాలని చిన్నా భిన్నం చేయడానికి సిద్ధంగా ఉన్నారా వీళ్ళకి ఎలాంటి ఉపాధి రాకుండా కకినాడలో ఎలాంటి కర్మాగారం రాకుండా చేసేందుకు సిద్ధంగా ఉన్నారా మీరు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఏదైనా మాట్లాడితే ఆవేశంగా టాపిక్ డైవర్ట్ చెస్తే ప్రజల అవసరాలు తీరవనీ నిజమైన ప్రజాప్రతినిధిగా మీరు కాకినాడలోని యువతకి ఏంచేసారో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కోరారు. తాము ఎప్పటినుండో ఒకటే చెపుతున్నామనీ రాష్ట్రంలో యువత పూర్తిగా నిర్వీర్యం అయిపోయారనీ పవన్ కళ్యాణ్ ఒక్కరే వారికి ఆశాదీపమనీ, ఆయన అందుకుతగ్గట్టుగా మా మేనిఫెస్టోలో ప్రతి చేతికీ పని, ప్రతి చేనుకీ నీరు ఇదే మొదటి అంశంగా మేనిఫెస్టో తయారుచేయబోతున్నామనీ, కాకినాడలో అందరికీ తాము ఈ హామీ ఇస్తున్నామనీ, కావున త్వరలో జరగబోతున్న ఎన్నికలలో జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వాన్ని గిలిపించి అందరూ పనినిపొందే పాలనను పొందేలా ముందుకుసాగుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాదనాల రమేష్, బొద్దు రాజు, మాతా చిన్న, నందా, సహారా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, ఐ.పోలవరం మండలం, టి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఇటీవల మృతిచెందిన రెడ్డి సుబ్బలక్ష్మి పెద్ద కార్యంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను, అలాగే ముమ్మిడివరం మండలం చింతావాని రేవు గ్రామానికి చెందిన రచ్చా ధనలక్ష్మి ఇటీవల మృతిచెందడం జరిగింది వారి కుమారులు సత్యనారాయణ ధర్మారావు లక్ష్మణరావుని రాష్ట్ర జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), నరాలశెట్టి రాంబాబు, సవరపు వెంకట్, అక్కల శ్రీను, పెన్నాడ శివ, గుత్తుల శంకర్, విత్తనాల రవి, ఉద్దీశ వీరబాబు, పెద్దిరెడ్డి శ్రీహరి, ఉద్దీశ సురేష్, కొప్పాడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ వి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పితాని




శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం మండలం కాశివారితూము సెంటర్ నందు మట్టా త్రిమూర్తులు ఎస్ వి ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), గుత్తుల శంకర్, విత్తనాల రవి తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024









## డెంకాడ మండలంలో పల్లె పల్లెకు జనసేన

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం: పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి లోకం మాధవి డెంకాడ మండలం, మోపాడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జనసేన మేనిఫెస్టో మరియు సిద్ధాంతాలు అదేవిధంగా పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి ప్రభుత్వ స్థాపనకు తమ వంతు సహకారం అందించాలని గాజు గ్లాసు పై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లోకం మాధవి కోరడం జరిగింది. లోకం మాధవి మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం కానీ పాలకులు గానీ ప్రజలను పట్టించుకోవడంలేదని గ్రామాలలో నిరుద్యోగ సమస్య అదే విధంగా ఉంది మరియు డ్రైనేజీ త్రాగునీరు పరిస్థితులు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని వాపోయారు.

## అభివృద్ధి ఎక్కడ అని చొక్కా పట్టుకొని నిలదీయండి



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, జరుగుమల్లి మండలం, వావిలేటిపాడు గ్రామంలో జనసేన పార్టీ నాయకులు గురువారం పర్యటించి, మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగింది. 2019 ఎన్నికలకు ముందు వైసిపి నాయకులు ఈ గ్రామంలో పర్యటించి, అభివృద్ధి చేస్తాము ప్రజా సమస్యలు మొత్తం తీరుస్తాము అని అడ్డు ఆదుపులేకుండా హామీలు ఇవ్వడం జరిగింది. ఈరోజు మొహంసచాటేసి, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ముఖ్యంగా ఎస్సి కాలనీల్లో రోడ్ల సమస్య డ్రైనేజీ సమస్య ఉంది, కమ్యూనిటీ హాల్ ని అభివృద్ధి చేయకుండా, నిరుపయోగంగా ఉంచారు. ఊరి నడిబొడ్డులో ఉన్నటువంటి చెరువుని అభివృద్ధి చేయకుండా, చెత్తాచెదారం వేసి చెరువుని ఆక్రమించుకోవడం కూడా జరిగింది. ఇల్లు లేని నిరుపేదలకు జగనన్న కాలనీ ద్వారా ఇల్లు కట్టిస్తాము అని చెప్పి, స్మశానాల దగ్గర ఊరికి చివర్లో అడవిని తలపించే విధంగా ఉన్న జగనన్న కాలనీని చూస్తూ ఉంటే ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి గురించి ఏ విధంగా ఆలోచిస్తుందో అర్ధమవుతుంది. ఈ గ్రామ సమస్యలు మొత్తాన్ని జనసేన నాయకులు అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుంది, వైసిపి నాయకులు ఓట్లు కోసం వస్తే చొక్కా పట్టుకొని నిలదీస్తాము అని గ్రామ ప్రజలు అంటున్నారు. ఈ గ్రామ ప్రజలందరికీ జనసేన పార్టీ అండగా ఉంటుంది. ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత జనసేన తీసుకుంటుంది. జనసేన మరియు టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడడానికి విజయం సాధించడానికి కచ్చితంగా అవకాశం ఇస్తాము అంటూ వావిలేటిపాడు గ్రామ ప్రజలు అంటున్నారు అని కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, జరుగుమల్లి మండలం అధ్యక్షులు గూడా శశిభూషణ్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, మరియు స్థానిక జనసేన పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని తెలియజేశారు.

## వైకాపా ప్రభుత్వంలో జర్నలిస్టులపై పేట్రేగుతున్న దాడులు: పెండ్యాల శ్రీలత

శతఘ్ని న్యూస్: అనంతపురం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెరుగుతున్న జర్నలిస్టుల మీద దాడులను నిరసిస్తూ ఏపియుడబ్ల్యుజె జర్నలిస్ట్ అసోసియేషన్ వారు ఛలో అనంతపురం కార్యక్రమానికి పిలుపునివ్వడంతో వారి పిలుపు మేరకు జనసేన పార్టీ తరపున వారి నిరసనలు మద్దతు తెలుపి సంగమేశ్ సర్కిల్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుత ర్యాలీలో పాల్గొని అనంతరం జర్నలిస్ట్ సంఘం వారు ఏర్పాటు చేసిన భహిరంగ సమావేశంలో పాల్గొన్న జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలన కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగి పోయాయని మొన్న శ్రీకృష్ణ పై, నిన్న కర్నూల్ ఈనాడు కార్యాలయం పై వైకాపా మూకలులు దాడులకు తెగబడుతున్నారని ఇన్ని దాడులు జరుగుతున్నా పోలీస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఏది ఏమైనా జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.




## నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన మదనపల్లి జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మదనపల్లి, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నా సేన కోసం నా వంతు కమిటీ కార్యవర్గ సభ్యులు మరియు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ బాబు, స్టూడెంట్ వింగ్ ఉపాధ్యక్షులు జనసేన సోను, కుప్పాల శంకర, కోటకొండ చంద్రశేఖర్, తొక్కల శివ, నాని, ధరణి, బహదూర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జెండా దిమ్మె శంకుస్థాపన



శతఘ్ని న్యూస్: పాలకొండ: మన్యం పార్వతిపురం జిల్లా, పాలకొండ నియోజకవరం, వీరఘట్టం మండలంలో జనసేన టీమ్ తరపున చేపట్టే జనసేన గిరిసేన కార్యక్రమం 50వ రోజుకు చేరుకున్న సందర్భంగా వీరఘట్టం మండలం టౌన్ లో జనసేన జెండా ఆవిష్కరణ కోసం శంకుస్థాపన రెండు చోట్లా చెయ్యడం జరిగింది. కార్యక్రమంకి ముఖ్య అతిధిగా సీనియర్ రాజకీయ నాయకులు గిరిజన నేత పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఎక్స్:జడ్పీటీసీ నిమ్మల నిబ్రమ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జనసేన జానీ మాట్లాడుతూ.. ఈ రోజు వీరఘట్టాం టౌన్ సెంటర్ లో బిఎమ్ఆర్ చోట జెండా ఆవిష్కరణ కోసం టౌన్ టీమ్ ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది అని ఈ జెండా ఆవిష్కరణ రోజు ఎప్పుడు అనేది తొందరలో అందరికి తెలియజేయ్యడం జరుగుతుంది కనుక ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రస్తుతం మన్యం జిల్లాకి సంబందించిన జనసేన నాయుకులు జనసైనికులు వీరమహిళలు పాల్గొని విజయవంతం చెయ్యాలి అని కోరుకుంటున్నాను. జనసేన నాయకులు పాలకొండ నియోజకవర్గం సమన్వయ కర్త నిమ్మల నిబ్రమ్ మాట్లాడుతూ ఈ పాలకొండ నియోజకవర్గంలో స్థానిక వైస్సార్సీపీ నాయుకులు వీరఘట్టాం టౌన్ గురుంచి పట్టించుకోకపోవడం వల్లన ఇంకా రోడ్ పనులు పూర్తి కాకపోవడం వల్లన ప్రజలు వేపారస్థులు ప్రయాణికులు ఇబ్బందిలు పడుతూ ఆటో సోదరలు వాహనాలు కి రిపేరులు అధికమై వాళ్ళు ఖర్చులు పెరుగుతున్నాయి అని ఆవేదన వేక్తం చేసిన నిమ్మల నిబ్రమ్ వీరఘట్టం టౌన్ జనసేన నాయుకులు సరిపిల్లి అచ్యుత్ రావు మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వ వైఫల్యాలను, జరుగుతున్న అరాచక పాలన గురించి టౌన్ గ్రామస్థులకు ఇంటి ఇంటికి తెలియజేసే బాధ్యత జనసేన టీడీపీ నాయుకులుకు జనసైనికులకి కార్యకర్తలకి వీరమహిళలకి ఎంతో బాధ్యత ఉంది అని తెలియజేసిన సరిపిల్లి అచ్యుత్ రావు ఈ కార్యక్రమంలో స్థానిక వీరఘట్టాం జనసేన నాయుకులు సైనికులు కర్నెన సాయిపవన్, ఉదయాన చరణ్, నందివాడ పండు, కనపాక విష్ణు, ప్రతాప్, చుక్క భార్గవ్, ప్రమోద్ పాల్గొని వారు మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి కి అండగా ఉంటామని ఈ సందర్భంగా భరోసా వారు భరోసాని ఇవ్వడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024

## నిర్మాణంలో ఆగిపోయిన ఇంటికి ఆర్థిక చేయూతనిచ్చిన బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, నకరికల్లు మండలం చాగల్లు గ్రామంలో ఆర్థిక స్తోమత లేక, ఉన్న డబ్బు చాలక నిర్మాణంలో ఆగిపోయిన, ఇంటి నిర్మాణానికి జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అన్ని తరగతుల ప్రజలకు తన వంతు సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుటానన్నారు. సమాజసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని ప్రజల్లో ఒకడిగా, వారి సమస్యల్లో సంతోషాలలో తోడుగా నిలవాలని ప్రజలందరూ బాగుండాలని అందులో తాను ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. పదవుల కోసం, అధికారం కోసం, డబ్బు కోసం రాజకీయాల్లోకి రాలేదని కేవలం ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తన దృష్టికి వచ్చిన ఎటువంటి సమస్య ఉన్నవారికైనా ఎంతోకొంత తన వంతు బాధ్యతగా సహాయ సహకారాలు ఉంచడానికి ఎప్పుడూ వెనకడనన్నారు. సమ సమాజ స్థాపనలో బడుగు బలహీన వర్గాల కోసం ప్రశ్నించే వ్యక్తిగా పవన్ కళ్యాణ్ ఉన్నారని ఆయన ఆశయాలు లక్ష్యాలు ఆకాంక్షలు నచ్చి జనసేనలోకి వచ్చానన్నారు పార్టీ ఏదైనాప్పటికీ ప్రజాసేవ అంతిమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మీ శ్రీనివాస్, సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, కొదమూల నాగేశ్వరరావు, కొదమూల శ్రీను, తాళ్లపోగు రామయ్య, ముప్పాళ్ళ మోహన్ రావు, జొన్నలగడ్డ ముత్తయ్య, ముప్పాళ్ళ మహేష్, ముప్పాళ్ళ ముత్తారావు తాళ్ల పోగు రాంబాబు తాళ్ల పోగు రమణయ్య కొదమల బ్రహ్మం, పాస్టర్, గ్రామస్తులు, జనసైనికులు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్ మహిళలతో జనసేన మాటామంతి 34వ రోజు



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో గురువారం మాటామంతి కార్యక్రమంలో భాగంగా 34వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 21వ డివిజన్ అంబేద్కర్ నగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమయ్యి పలు సమస్యలు గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈ డివిజన్ లో పర్యటించి అరకొర రహదారులు మాత్రమే వేసి డివిజన్ మొత్తం అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నాడని కానీ ఇక్కడ వాస్తవ పరిస్థితులను చూసినట్లయితే అందుకు పూర్తి భిన్నంగా ఉందని సందులలో రోడ్లు సరిగాలేక మురుగు కాలువలు పూడిక తీయక మంచి నీరు సకాలంలో రాక స్థానిక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని జనసేన టీడీపీలకు ఓటు వేసి వైకాపాను గద్దె దించుదాం అనంత నగరాన్ని సుందర అనంతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జి.యర్రంపాలెం గ్రామంలో వైసీపీకి షాక్



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం, జి. యర్రంపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపికి చెందిన ముఖ్య నాయకులు కోనే వెంకటేశ్వర్లు, కోనే దుర్గారావు, కోనే రాంబాబు, కుసే శివ అవినీతి, అరాచక వైఎస్ఆర్సిపి పాలనపట్ల విసుగు చెంది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి రాజానగరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ సమర్థవంతమైన నాయకత్వానికి ఆకర్షితులై జనసేన పార్టీలో చేరారు. వారందరికీ బత్తుల బలరామకృష్ణ జనసేన కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## నూతన జనసేన కార్యాలయాన్ని ప్రారంభించిన పంతం నానాజీ



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్: జనసేన పార్టీ ఇన్చార్జి మరియు పిఎసి సభ్యులు పంతం నానాజీ గురువారం నూతన జనసేన కార్యాలయాన్ని ప్రారంభించారు. జనసేన పార్టీ ఆహ్వానం మేరకు గురువారం పిఠాపురం నుండి పి ఎస్ ఎన్ మూర్తి వెళ్లి నానాజీ గారికి శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

## ముద్రగడను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: అమలాపురం నియోజకవర్గం: అమలాపురం విచ్చేసిన మాజీ మంత్రివర్యులు కాపు ఉద్యమ నేత పెద్దలు ముద్రగడ పద్మనాభం ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన అమలాపురం రూరల్ మండల అధ్యక్షుడు లింగోలు పండు, జనసేన సీనియర్ నాయకులు నల్లా వెంకటేశ్వరరావు, కంకిపాటి గోపి, అల్లాడ రవి తదితరులు.

## పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన




శతఘ్ని న్యూస్: గుంటూరు: శ్రీ శ్రీనివాసా నాట్యమండలి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం స్థానిక శ్రీనివాసరావుతోటలోని అచ్చయ్యడాబా సెంటర్లో శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నాట్యమండలి అధ్యక్షుడు పట్టంశెట్టి రాంబాబు తెలిపారు. గురువారం శ్రీనివాసరావుతోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనుమరుగవుతున్న నాటక రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. శనివారం జరిగే ఈ నాటకాన్ని తిలకించేందుకు ప్రతీ ఒక్కరికీ తాము ప్రత్యేక ఆహ్వానం పలుకుతున్నట్లు రాంబాబు తెలిపారు. జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ సినీ రంగంలో చరిత్ర సృష్టించిన ప్రతీ నటుడి తొలి అడుగు నాటక రంగం నుంచే మొదలైందన్నారు. సినిమాలు, టీవీలు వచ్చాక నాటక రంగం మసకబారుతూ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాభిమానులు, నాటక ప్రియులు ముందుకు వచ్చి నాటక రంగానికి తమవంతు ప్రోత్సాహాన్ని, సహాయాన్ని అందించాలని కోరారు. సమావేశంలో హార్మోనిష్టు సురేష్, పట్టంశెట్టి చిట్టి, వీరయ్య, రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.


## యాడికి పట్టణంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ



శతఘ్ని న్యూస్: బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం యాడికి పట్టణం, కోటవీధిలో తాడిపత్రి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి పర్యటించి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జెసి అస్మిత్ రెడ్డి వెంట తాడిపత్రి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, జెసి అనుచరులు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024





## జనసేన — టిడిపి సమన్వయంతో పనిచేసి ప్రజల మెప్పు పొందాలి




శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం: గాజువాకలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు మరియు గాజువాక నియోజకవర్గం ఇన్చార్జ్ కోన తాతారావు అధ్యక్షతన పార్టీ నాయకులు, కార్యవర్గం, జనసేన పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఎలక్షన్ ప్రక్రియ లో అందరూ భాగస్వామ్యం కావాలని, బూతు స్థాయిలో ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలు జనసేన తెలుగుదేశం కు మద్దతుగా ఉన్న తరుణంలో ఇరు పార్టీలు సమన్వయం తో పని చేయాలని సూచించారు. పార్టీ శ్రేణులు ప్రజల దీర్ఘ కాలికంగా ఉన్న సమస్యల పట్ల పోరాడాలని, గడిచిన 5 సంవత్సరాలలో నిత్యవసరసతులు కల్పన లో వైసిపి ప్రభుత్వం విఫలం ఐయ్యిందని, చరిత్ర లో ఎన్నడూ లేని విధంగా నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలను పట్టి పీడిస్తున్న వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పడాలని ప్రజలను కోరాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, రూరల్ ప్రధాన కార్యదర్శి ఇందల వెంకట రమణ, 64వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవింద్ రెడ్డి, గంధం వెంకటరావు, పోల రౌతు వెంకట రమణ, గవర సోమశేఖర్, లంకల మురళి దేవి, రౌతు గోవిందరావు, మాక షాలిని, సిరిసపల్లి కనకరాజు, మెడిశెట్టి విజయ్, గలకోటి సోమన్న, వబ్బిన శ్రీకాంత్, కాద శ్రీను, చైతన్య కృష్ణ, కళావతి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024




## రాష్ట్ర అభివృద్ధి జనసేన జెండా అజెండా, అందుకే ఇంటింటికిపవనన్న ప్రజా బాట: బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి: రాష్ట్రం అభివృద్ధి చెందటమే జనసేన జెండా అజెండా అని దానికోసమే మిత్రపక్షాలతో ముందుకు నడుస్తుందని, రాష్ట్ర అభివృద్ధి భవిష్యత్తు భవిష్యత్తు జనసేన జెండా అజెండా అని సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. గురువారం సాయంత్రం బృగుబండలో జరిగిన జనసేన ఇంటింటికి పవన్ ప్రజా బాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని స్వర్గీయులు వంగవీటి మోహన్రంగా, ఎన్టీ రామారావు కు పూలదండలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు పాలకుల వైఫల్యాలు తెలుసుకోవటమే కాకుండా పవన్ కళ్యాణ్ భవిష్యత్ ప్రణాళిక కార్యాచరణ హామీలు గ్రామస్తులందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ప్రజల సహకారం ప్రోత్సాహం చూస్తుంటే మరింత ఉత్సాహంగా పనిచేయాలని ఉందని సత్తెనపల్లి జనసేన ని బొర్రా వెంకట అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, సత్తెనపల్లి 7 వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బత్తుల కేశవ, నాగభూషణం, సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, నకరికల్లు మండల అధ్యక్షురాలు తాడువాయి లక్ష్మి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలకాపూర్ణ, మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రఫీ, ఇంకొల్లు శివ, గ్రామ అధ్యక్షులు బి నాగరాజు, తులవ సీతయ్య, తులవ నరేంద్ర, ఏసుబాబు, ధూళిపాల గ్రామ అధ్యక్షులు కే నరసయ్య, బిట్రగుంట కృష్ణ, నామాల పుష్ప, గట్టు శ్రీదేవి, దార్ల శ్రీను, కడియం అంకరావు, అద్దేపల్లి రామారావు, రామిశెట్టి శ్రీను, మండల కార్యదర్శి షేక్ ఉమర్, కొటికలపూడి లక్ష్మణ్, జిర్రా గణేష్, రామిశెట్టి సందీప్, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతూరు మండలంలో జనసేన పార్టీలో చేరికలు

శతఘ్ని న్యూస్: చింతూరు మండలం, తుమ్మల పంచాయతీ, రింగలా గ్రామం నుంచి సోయం శ్రీను గ్రామ పటేల్ ఆధ్వర్యంలో 38 కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు పాల్గొని వారికి కండువా వేసి జనసేన పార్టీలోకి స్వాగతం పలికారు మడివి రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కారమే ద్యేయంగా ప్రస్తుత ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండాకాడుతూ జనసేన విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమనికి చింతూరు మండల ముఖ్య నాయకులు తీగల రవి, బేడే సతీష్, కారం దుర్గారావు, పొడియం నాగార్జున, ఉయిక వెంకటేష్, బాబురావు, గ్రామస్తులు సోయం రాజులు, సోయం సత్యం, రవ్వ మంగయ్య, ముచ్చిక బుచ్చయ్య, సోయం సీతమ్మ, చినక్క దారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శిఖ బాలుకు అభినందన సత్కారం




శతఘ్ని న్యూస్: గుంటూరు: జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ గా శిఖ బాలును నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి వచ్చినందుకు, పెదకూరపాడు సమన్వయకర్త యర్రంశెట్టి రామకృష్ణ మరియు నియోజకవర్గ నాయకులు నన్ను కలిసి అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానని శిఖా బాలు తెలిపారు.

## నెల్లూరు జనసేన పార్టీలో భారీ చేరికలు




శతఘ్ని న్యూస్: నెల్లూరు: యువజన సైనికులు వర బన్నీ ఆధ్వర్యంలో దాదాపుగా 30 మంది విద్యార్థులు మా మొదటి ఓటు జనసేన కే అంటూ పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ గారి కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత మూడు నెలలు కిందట మై ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన అంటూ యువత లో అవేర్నెస్ చేసిన జనసైనికులు బన్నీ, వరా ఆధ్వర్యంలో ఈరోజు వందల మంది యువత జనసేన పార్టీలో చేరుతున్నారు.. ప్రతి ఒక్కరు కూడా తమ భవితను కాపాడగల నాయకుడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారే అని నమ్మి పార్టీ చేరుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో నిరీక్షిస్తున్న జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకపోవడం, కష్టపడి చదివిన యువత అంతా కూడా వాలంటరీ ఉద్యోగాలకే పరిమితం చేయడం మోహన్ రెడ్డి లక్ష్యం అని తెలుసుకున్నారు. గవర్నమెంట్ ఉద్యోగాలు ఇవ్వకపోవడం, గవర్నమెంట్ ఉద్యోగాల్లో ఉన్న వారిని ఇబ్బంది పెట్టడమే జగన్మోహన్ రెడ్డి గారి లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ ప్రయోజనాల వారికి అందగదకుండా చేస్తుంది ఈ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం. 20 సంవత్సరాల సర్వీసు తర్వాత ప్రావిడెంట్ ఫండ్ ఏదైతే ఉందో దానిలో 30% వరకు ఉంచి 70% వినియోగించుకోవడానికి వెసులుబాటు ఉంది ఆ ప్రయోజనం కూడా ప్రభుత్వ ఉద్యోగులు పొందకుండా చేస్తున్నారు. పోలీస్ యంత్రాంగానికి ఎన్నికలకు లభించవలసిన ట్రావెలింగ్ అలవెన్స్ కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఇక సరెండర్ లీవ్స్ సంగతి దేవుడికి ఎరుక, కష్టపడి పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగాలకి జీతాలు పెరగడ లేకపోగా ఎప్పుడు జీతాలు వస్తాయో కూడా తెలియని పరిస్థితి. ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగస్థులు ఈ ప్రభుత్వంతో విసిగిపోయి ఉన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి నిర్ణయం ఏదైనా కూడా తెలుగుదేశం జనసేన పార్టీలు కలిసి పనిచేసే అభ్యర్థులు గెలిపించే విధంగా యువతని మోటివేట్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన యువ నాయకులు బన్నీ, వర, కేశవా, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ గౌడ్, మౌనిష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ అవగాహన సదస్సు విజయవంతం

శతఘ్ని న్యూస్: పీలేరు: గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ నెహ్రూ యువ కేంద్ర కడప మరియు అన్నమయ్య జిల్లాల వారి ఆదేశం ఆదేశాల మేరకు పీలేరు షీ స్వచ్ఛంద సంస్థ వారు స్థానిక ఎమ్మార్వో ఆఫీసు నందు వెళ్లారు ఎమ్మార్వో మహబూబ్ బాషా మరియు డిస్టిక్ వాట్ వాటర్ మేనేజ్మెంట్ ఏపీ డి నందకుమార్ రెడ్డి బ్యానర్ను ఆవిష్కరించారు అని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి వి ఎస్ లక్ష్మి పత్రికా ముఖంగా తెలియజేశారు. అలాగే స్థానిక సంజయ్ గాంధీ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఓటర్ అవేర్నెస్ అండ్ రిజిస్ట్రేషన్ నిర్వహించడం జరిగినది. అని షీ సంస్థ అధ్యక్షురాలు మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముకని నవభారత నిర్మాణంలో యువత పాత్ర కీలకమని ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన వెంటనే బాధ్యతగా ఓటు నమోదు చేసుకొని నిజాయితీతో కూడుకున్న నాయకులను ఎన్నుకొని దేశ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడమే కాకుండా ప్రతిజ్ఞ చేయించి రాలీ కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పీలేరు ఎమ్మార్వో మహబూబ్ బాషా ఏ ఎస్ ఓ రామ్మోహన్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి ఎన్సిసి అధ్యాపకులు పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు శ్రీనివాసులు రెడ్డి తెలుగు ఉపాధ్యాయులు షీ సంస్థ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు పాల్గొనడం జరిగినది.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 23 ఫిబ్రవరి 2024





## జనసేన విజయ యాత్ర – ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్ – 65వ రోజు



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: జనసేన విజయ యాత్ర 65వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుండి పెళ్లి మండపం వరకు మరియు గాంధీ వీధిలో పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతి రామ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా. వినుత కోటాకి క్రేన్ ద్వారా బారీ గజమాలతో, పూల వర్షంతో, బాణసంచాతో, వాయిద్యాలతో, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన నాయకులు, జనసైనికులు. ఫ్యాన్ రెక్కలు విరగ్గొట్టి కింద పడేసి వినుత కోటా ప్రభుత్వంపై నిరసన తెలిపారు. టౌన్ లో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీ ని, పవన్ కళ్యాణ్ గారిని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటా గారిని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తు కి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, నాయకులు జ్యోతి రామ్, పేట చిరంజీవి, రవి కుమార్ రెడ్డి, పేట చంద్ర శేఖర్, దండి రాఘవయ్య, రవి కుమార్ రెడ్డి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, శారద, రాజేష్, సురేష్, హేమంత్ గౌడ్, పెద్ద ఎత్తున నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.













## జర్నలిస్టులకు మద్దతు తెలిపిన కుంటిమద్ది

శతఘ్ని న్యూస్: అనంతపురం, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేనొక నియంతని నేను చెప్పిన విధంగా మీరందరూ నడుచుకోవాలి, లేదని ప్రజలకు వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేస్తే మీడియా మిత్రులపై ప్రభుత్వ అధికారులను ఉసిగొలిపి తప్పుడు కేసులు పెట్టిస్తాను, వినకపోతే వైసిపి నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టి ఉన్మాదులుగా తయారుచేసి దాడులు చేయిస్తాను అని అధికార మదమెక్కి ప్రవర్తిస్తున్న తీరుని జనసేన పార్టీ తరపున ఖండిస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి “జర్నలిజం” అన్నా, “జర్నలిస్ట్” అన్నా నీకేం తెలుసు? ఒక మీడియా సంస్థకు యజమాని అయి ఉండి కూడా జర్నలిస్టు హక్కులను కాలరాస్తూ వారి పైన దాడులు చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నావు, ఈ పాపం ఊరికే పోదు భవిష్యత్తులో తలిగిన మూల్యం చెల్లించుకో తప్పదు అని నీకు తెలియజేస్తున్నాం. జర్నలిజాన్ని తమ వృత్తిగా చేసుకొని ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని తమ యజమాన్యాలు చాలిచాలని జీతాలని ఇచ్చిన, అర్ధాకలతో కడుపు మాడ్చుకొని ఎండనకా! వాననకా!! గాలనకా!!! అలుపెరగకుండా వాస్తవాలను ప్రజలకు కళ్లకు కట్టినట్టు చేరువేయాలని దృడ సంకల్పంతో నీతి నిజాయితీతో ఎందరో మహానుభావులు ప్రాణాలను లెక్కచేయకుండా ప్రాణత్యాగం చేసిన జర్నలిస్ట్ మహానుభావులు ఉన్న దేశం ఇది. నీలాంటి నియంతలు ఎందరో కాలగర్భంలో కలిసిపోయినారు నీవెంత? ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని జనరల్ లిస్టు సోదరులకు, జర్నలిస్టు సమాజానికి బేసరత్తుగా క్షమాపణలు చెప్పాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఆ పత్రిక జర్నలిస్టుపై దాడి జరిగింది మాకెందుకులే! మా పత్రిక జర్నలిస్టు పైన కాదు కదా! అని జర్నలిస్టు సోదరులు ఎవరు భావించకండి, ఈరోజు వారికి జరిగింది రేపు మీకు జరగదని గ్యారెంటీ ఏమిటి? జర్నలిస్టు సోదరులు అందరూ సంఘటితంగా ఏకం తాటిపై కొచ్చి జర్నలిస్టు సమాజాన్ని రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.



**సేవ్ మీడియా,**
**సేవ్ జర్నలిజం,**
**సేవ్ జర్నలిస్ట్,**
**సేవ్ డెమోక్రసీ,**

జర్నలిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో “ఛలో అనంతపురం” అనే కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి పాల్గొని జర్నలిస్టు సోదరులకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్ష మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది.

## ఘనంగా జనసేన కార్యాలయ ప్రారంభం

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన పార్టీ నూతన కార్యాలయం కాకినాడ రూరల్ మండలం వలసపాకల గంగరాజు నగర్ రోడ్డు నెంబర్ ఒకటిలో గురువారం జనసేన పార్టీ జెండా ఆవిష్కరించి నూతన కార్యాలయంలోకి నియోజకవర్గ జనసేన, టీడీపీ, భాజాపా పార్టీ ముఖ్య నాయకులతో, ప్రముఖులతో, జనసైనికులు, వీర మహిళలు, మిత్రులు శ్రేయోభిలాషులతో కలిసి జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ నియోజకవర్గం ఇంచార్జీ పంతం నానాజీ ప్రవేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, పేరాబత్తుల రాజశేఖర్, వి వై దాసు, చప్పిడి వెంకటేశ్వరరావు, దేవు వెంకన్న, బీజేపీ నాయకులు పైడా కృష్ణ మోహన్, యార్లగడ్డ రాంకుమార్, రంభాల వెంకటేశ్వరరావు, పైడా భవన్ ప్రసాద్ భీమశంకర్, జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

